ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు


జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 26-8-2025 సంపుటి : 1 సంచిక :74 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-



# అది వైసీపీ పాపమే!

## వారి వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతింది

పోలవరంపై ఏపీలో వైసీపీ, టీడీపీ మధ్య మాటలు యుద్ధం నడుస్తోంది. సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకుంటున్నారు. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు టీడీపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. సీఎం చంద్రబాబు దుర్మార్గం వల్ల పోలవరం సంక్షోభంలో పడిందని అంబటి రాంబాబు నిన్న మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. పోలవరం సమస్యపై చంద్రబాబు, మంత్రి నిమ్మల పిలిస్తే చర్చకు సిద్ధమని ప్రకటించారు. అంబటి సవాల్పై జల వనరుల శాఖ మంత్రి నిమ్మ ల రామానాయుడు రెస్పాండ్ అయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అబద్దాలు అతికినట్లు చెప్పడంలో అంబటికి ఆస్కార్ ఇవ్వచ్చని ఎద్దేవా చేశారు. పోలవరం పూర్తి చేయకుండానే వైసీపీ చేతులు ఎత్తేసిందని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా చేసిన అంబటికి పోలవరం గురించి అర్థం కాలేదని విమర్శించారు. పోలవరంపై ఆయన సవాల్ సిగ్గుచేటని మండిపడ్డారు. తమ పార్టీ దిగువ శ్రేణి నేతలకు ఉన్న అవగాహన కూడా లేదని సెటైర్ వేశారు.



జనం నవ్వుకుంటున్నారు :మంత్రి అనగాని

అంబటి వ్యాఖ్యలను మరో మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఖండించారు. ఈ మేరకు ఆయన ఇవాళ ఒక ట్వీట్ చేశారు. అసలు ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్ట్ కు సంబంధించి ఏ పని చేయకుండా వైసీపీ నేతలు సవాళ్లు విసరడం చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్ట్ ను వరదల్లో ముంచేశారని, రివర్స్ టెండరింగ్ అంటూ డయాఫ్రం వాల్ ను విధ్వంసం చేశారని ఆరోపించారు. కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారన్నారు. వారి హయాంలో ఒక్క రూపాయి కూడా పోలవరం నిర్వాసితులు, పునరావాసానికి ఖర్చు చేశారా అని ప్రశ్నించారు.

**పోలవరంపై అంబటి సవాల్ సిగ్గుచేటు.. మంత్రి నిమ్మల రామానాయుడు**




# రాహుల్ ముద్దు పెట్టిన యువకుడు

వ్యక్తిని పక్కకు లాగి రెండిచ్చిన సిబ్బంది
బిహార్ లోని పుర్నియా జిల్లాలో ఘటన
నెట్టింట వీడియో వైరల్



దేశంలో ఓట్ చోర్ జరిగిందం టూ విస్తృత ప్రచారం చేస్తున్న ఎం పీ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి అ నుకోని సంఘటన ఎదురైంది. బిహార్లో ఆయన చేపట్టిన ఓట్ చోర్ యాత్రలో భాగంగా ఇవాళ బైక్పై ర్యాలీగా వెళ్తున్న రాహుల్కు ఓ యువకు డు తారసపడ్డాడు. ఓట్ చోర్ యాత్రలో ఆ వ్యక్తి ఆకస్మాత్తుగా వచ్చి రాహులు కిస్ ఇచ్చాడు. ఈ ఊ హించని పరిణామంతో.. రాహుల్ గాంధీతోపాటు ఆయన భద్రత సిబ్బంది అవాక్కయ్యారు. వెంటనే షాక్ లోంచి తేరుకున్న భద్రతా ని బ్బంది వెంటనే.. ఆ ముద్దు గట్టిగా పెట్టి పక్కకు లాగి.. రెండు ఆతే ర్యాలీలో రాహుల్ కు యువకుడు ముద్దు పెట్టినా.. మాత్రం తన బైక్ ను ఆపకుండా ముందుకు వెళ్లిపోయాడు. ఈ ఘటన ఇవాళ పుర్ణియా జిల్లాలో చోటుచేసుకుంది. కాగా దీనికి సంబంధించి వీడియో నెట్టింట వైరల్గా మారింది.




# విజయవాడ దుర్గమ్మ..

## దసరా ఉత్సవాల షెడ్యూల్ విడుదల

విజయవాడ ఇంద్రకీలాద్రిపై సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వరకు 11 రోజులపాటు అమ్మవారు పదకొండు అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకు సంబంధిం చిన షెడ్యూల్ ను అధికారులు ఈరోజు విడుదల చేశారు.

**అలంకారాలు..**

22న బాలత్రిపుర సుందరి దేవి, 23న గాయత్రీదేవి, 24న అన్నపూర్ణాదేవి, 25న కాత్యాయని దేవి,26న మహాలక్ష్మి, 27న లలితా త్రిపుర సుందరి దేవి, 28న మహాచండి దేవి, 29న సరస్వతి దేవి, 30న దుర్గాదేవి, అక్టోబర్ 1న మహిశాసుర మర్దిని,
అక్టోబర్ 2న రాజరాజేశ్వరి దేవిగా దర్శనమివ్వనున్నారు. సెప్టెంబర్ 29న మూలనక్షత్రం రోజున మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 మధ్య సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిం చనున్నారు. అక్టోబర్ 2న ఉదయం 9:30కి పూర్ణాహుతితో దసరా ఉత్సవాలు ముగుస్తాయి.అదే రోజు సాయంత్రం 5 గంటలకు కృష్ణా నదిలో హంస వాహన తెప్పోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్ర మంలో దుర్గ గుడి ఈవో శినా నాయక్, వైదిక కమిటీ సభ్యులు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

# బయోమెట్రిక్, ఐరిష్ తో రేషన్ పంపిణీ


- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం



స్మార్ట్ రేషన్ కార్డుతో స్కాన్ చేసి బయోమెట్రిక్, ఐరిష్ గుర్తింపుతో సరు కులు పంపిణీ చేస్తారని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలి పారు. ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పం పిణీని ఆయన ప్రారంభించారు. విజయ వాడ వరలక్ష్మీనగర్ లో కార్డులను లబ్ధి దారులకు అందజేశారు. ఈ సంద ర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్ కార్డులు తయారు చేశామన్నారు. వీటి లో క్యూఆర్ కోడ్ పొందుపరిచామని, రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుందని తెలిపారు.

# అందుకే ఆ పదవి.. దక్షిణాదికి..

- అమిత్ షా నోట నార్త్, సౌత్ కామెంట్స్
- ఉపరాష్ట్రపతి అభ్యర్థి అంశంపై కీలక వ్యాఖ్యలు



దేశంలో ఉప రాష్ట్రపతి ఎన్నికల అంశం ఆసక్తిగా మారింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తిని తమ అభ్యర్థిగా ప్రకటించడంతో రాజకీయ చర్చకు దారి తీసింది. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి“ కోసమే ఎన్డీయే ఈ ఎత్తుగడ వేసిందనే విమర్శలు వినిపించాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ అం శంపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఓ న్యూస్ ఏజెన్సీతో మాట్లాడిన షా.. ‘రాష్ట్రపతిని తూర్పు భారతం నుంచి ఉన్నారు.. ప్రధానమంత్రి పశ్చిమం వైపు నుంచి ఉన్నారు.. ఉత్తరం వైపు నుంచి కూడా నాయకత్వం ఉంది. కాబట్టి ఉపరాష్ట్రపతి అభ్యర్థి దక్షిణం నుంచి రావడం సహజమే’ అని పేర్కొన్నా రు. దీన్ని ఎన్నికల కోణంలో చూడకూడద న్నారు. సీపీ రాధాకృష్ణన్ సుదీర్ఘ రాజకీయ ప్రస్తావన కలిగిన వారని చెప్పారు.

**నాడు రాహుల్ చేసిందేంటి?..**

130వ రాజ్యాంగ సవరణ బిల్లు విష యంలో విపక్షాల తీరును అమిత్ షా తీవ్రంగా ఖండించారు. 2013లో నాడు లాలూ యాదవు కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసు కొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారని, ఆరోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోందని విమర్శిం చారు. ప్రధాని జైలుకెళ్తే ఆయనైనా రాజీనామా చేయాల్సిందేనన్నారు.

# ర్యాపిడో డ్రైవర్లుగా మహిళలు.. ఇది అవకాశం, గౌరవం



అమరావతి: ‘స్త్రీ శక్తి’ ద్వారా ఉచిత బస్సు ప్రయాణ పథకం గొప్ప విజయమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మరోవైపు ర్యాపిడో భాగస్వామ్యంలో వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉపాధి కలగడం సంతోషమని చెప్పారు. మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు. రవాణా ప్రణాళిక (మొబిలిటీ) అంటే కేవలం ప్రయాణం కాదు.. ఇది అవకాశం, గౌరవం అని పేర్కొన్నారు. ముమ్మాటికీ ఇది మంచి ప్రభుత్వమే అని వివరించారు. మహిళల ర్యాపిడో వాహనాల డ్రైవింగ్‌పై ఓ వీడియోను లోకేశ్ ‘ఎక్స్’లో పోస్టు చేశారు.

# శ్రీశైలం వెళ్లే భక్తులకు.. ఆర్టీసీ గుడ్ న్యూస్

- విమానాశ్రయం నుంచి నేరుగా పుణ్యక్షేత్రానికి
- ఆర్జీఐఏ క్రాస్ రోడ్స్ వద్ద కొత్తగా బోర్డింగ్ పాయింట్
- ప్రతి 20 నిమిషాలకో బస్సు, రిజర్వేషన్ సైతం
- టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడి




# డ్రీమ్ 11తో బీసీసీఐ కటీఫ్

- ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- స్పాన్సర్ షిప్ ఉండదని వెల్లడి

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సంచలన నిర్ణయం తీసు కుంది. టీమిండియాకు ప్రస్తుతం ప్రధాన స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న డ్రీమ్ 11తో ఒప్పందా న్ని రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించింది. మరోవైపు ఆన్ లైన్ గేమింగ్ బిల్లు భారత పార్లమెంటులో ఆమో దం పొందిన నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అదేవిధంగా భవిష్యత్తులో గేమింగ్ యాప్స్ సంస్థలతో స్పాన్సర్షిప్ ఉండబోవని బీసీసీఐ ప్రతి నిధులు స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## మా అనంతపురం సోక్రటీసు



'అడవిలో ఒక పేరు లేని పూవు అయి రాలిపోతాను' అని శ్రీశ్రీ గారి ఖడ్గసృష్టిలో చదివిన గుర్తు. మంచిరెడ్డి శివరామ్ రెడ్డి అస్తమించిన వార్త వినినప్పుడు నాకు ఈ కవితావాక్యమే గుర్తుకువచ్చింది. అతడు ప్రముఖ విద్యావేత్త. సామాజిక తత్వవేత్త. ఉద్యమ నిర్మాత. యాభై ఏండ్ల క్రితం ఒకటి రెండు తరాలకు తప్ప అతడు ఎవరికీ తెలియదు. కానీ అనంతపురం జిల్లా గ్రంథాలయానికి తెలుసు. ఆ గ్రంథాలయం ఆవరణలోని వేపచెట్టుకు తెలుసు. శిరీష వృక్షానికి తెలుసు. లలితకళాపరిషత్‌కు తెలుసు. క్లాక్ టవర్‌కు తెలుసు. అనంతపురం భౌతిక వాతావరణం నిండా సూదీదారంలా అల్లుకుపోయినవాడు. చెప్పులు లేని పాదాలతో, మాసిన గడ్డంతో, అడ్డపంచ పైన పొడుగాటి ముతక లాల్చీతో గబగబా నడుస్తూ తారసపడేవాడు. మిత్రుల భుజాలమీద ఆప్యాయంగా చేయి వేసేవాడు. లేదా వారి రెండు చేతులూ దోసిట్లోకి తీసుకుని, సంతోషంతో ఒత్తుతూ వుండేవాడు. సోక్రటీసుబీ సంతలో తాత్విక చర్చలు జరిపినట్లు ఏదో ఒక కాకా హొటల్లో కూర్చుని, మిత్రులతో సంభాషించేవాడు. జిడ్డు కృష్ణమూర్తి, రమణ మహర్షి వంటి వారు చర్చకు వచ్చేవారు. ఉన్నట్లుండీ "వేర్ రిలెటివిటీ స్టాప్స్, దేర్ అద్వైత బిగిన్స్" వంటి మాటలు దొరలి, వాతావరణాన్ని ఉత్తేజపరిచేవి. మిత్రులు ఎవరు ఏ పుస్తకాలు కొత్తగా చదివినారో విచారించేవాడు. కొత్తగా ఏ కవిత్వం, ఏ కథ రాసినారో తెలుసుకుని, వినిపించమని కోరేవాడు. "కాసరమా వికారముల్ రాల్చకు" అంటూ వెర్రి కాదిది, సర్రియలిజం సోదరా.. అని బోధించేవాడు. స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్ పలవరించేవాడు. స్నేహితుడు దక్షిణామూర్తిది వెన్నెల క్లినిక్ వుండేది. ఒకరోజు రాత్రి క్లినిక్‌లో కూర్చోబెట్టి పేపరు, పెన్ను చేతికి ఇచ్చి, "బుర్రలోకి వచ్చిన ఆలోచనలన్నీ రాయి!" అన్నాడు. పది నిమిషాల తర్వాత నా ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూసినాడు.రాసినది ఎట్లుందోయేమోకానీ, ఏదో థెరపీ ఇచ్చినట్లు నా మనసంతా నిశ్శబ్దం ఆవరించి, ధ్యానానుభూతి కలిగింది. వేయిపడగలులో పసరిక గురించి, మాలపల్లిలో తక్కెళ్ల జగ్గడు గురించి ప్రస్తావించేవాడు. ఆయన సమక్షం తాత్విక సాహిత్య చర్చలతో విద్యున్మయమై ఆవరించేది. అప్పటికి మా మిత్రులమంతా ఆయనకంటే ఒక తరం చిన్నవాళ్లం. ఆయన చెప్పే సంగతులన్నీ చాలా సీరియస్‌గా వినేవాళ్లం. గ్రంథాలయ ఆవరణలో వేపచెట్టు కింద అతడి చుట్టూ చేరినవారిలో కవులు, రచయితలు వుండేవారు. రాయుడు, బద్వేలి రమేష్, కైలాస్, మల్లెల నరసింహమూర్తి, ఎక్కలూరి శ్రీరాములు, చిలుకూరి దేవపుత్ర, బండి నారాయణ స్వామి, రమణ జీవి, ఖాదర్ బాషా, పద్మనాభయ్య, దక్షిణామూర్తి, బోసు, రఘుబాబు వంటి పదీ పదిహేను మంది చేరేవారు. డెబ్భయ్యవ దశకంలో అనంతపురం సాంస్కృతిక వాతావరణం అంతా పద్యమయమే. పండితులు వచనకవిత్వ ప్రక్రియను వెక్కిరిస్తున్న రోజులు. కుందుర్తిబీ వచనకవిత్వాన్ని భుజాలకెత్తుకున్న రోజులు. "కుక్కలు దొంతలు పడగొట్టగలవు గానీ, పేర్చగలవా?" అని పండితోత్తములు మర్మగర్భంగా మాట్లాడుతున్న మాటలు. ఒక దినం పద్యానికీ, వచనానికీ మధ్య యుద్ధానికి అన్నట్లుగా వేదిక కూడా తయారయింది. అంతకు రెండు రోజుల ముందు తన యువ కవుల సైన్యంతో శివరామ్ సారు శిక్షణా శిబిరాన్ని నిర్వహించినాడు "గ్రీకులు ఉపన్యాసాన్ని డైలాగ్ అంటారు. ఆ కళను ఎట్ల సాధింపవలె? గొణుగుతున్నట్లు చదివితే అది కవిత్వమా? చేతిలో పేపరు లేకుండా కవిత్వాన్ని గానం చేయండి. కవిత్వాన్ని భాషించండి," అన్నాడు. ఆ దినం లలితకళాపరిషత్ బయలులో ఇసుక వేస్తే రాలనంత జనం. అష్టావధానాలు, వారికి దండలు, శాలువాలు, సన్మానాలు ముగిసినాయి. ఆ తరువాత యువకవులు చెలరేగిపోయినారు. ప్రేక్షకుల చప్పట్లు, ఈలల మధ్య వచన కవిత్వాన్ని గద్దెనెక్కించినారు. స్వాంతంత్ర్యానంతరం మొలుచుకొచ్చిన కొత్త తరం కవుల సందోహం ఒక మహావృక్షమై, తెలుగు సాహిత్యాన్ని పరిపాలించబోతున్న సంకేతం అది. ఇదంతా చూసి, పెద్దాయన తిరుమల రామచంద్ర (హంపీ నుండి హరప్పాదాక) ముగ్ధులైన ఘడియ కూడా అది.

"మేము చేయవలసిన పని మీరు చేసినారు. ఇది చరిత్ర. అనంతపురం సాంస్కృతిక వాతావరణంలో ఒక పెద్ద కుదుపు" అన్నారు కమ్యూనిస్టు మిత్రులు. ఈ సాహిత్య సందర్భాన్ని మొత్తం భుజానవేసుకుని నడిపించినవాడు శివరామ్ సారు. అతడు అనంతపురంలో మొట్టమొదటి లిటరరీ యాక్టివిస్టు. కొలకలూరి ఇనాక్, శింగమనేని నారాయణ గార్లకంటే ముందు అనంతపురం వాతావరణంలో ఆధునిక సాహిత్యానికి దారులు ఏర్పరిచినవాడు. యువకవుల ప్రతిభను ఛానలైజ్ చేసినవాడు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వైపు మిత్రులను ఉన్ముఖీకరణ చేసినవాడు. సమాజంలో దుష్టవిలువలను దండించిన వాడు. చలం జీవితాన్ని శ్లాఘించినవాడు. ఫాల్స్ ప్రిస్టేజ్‌ను అధిగమించినవాడు. ఉత్తరాంధ్రలో సాయుధపోరాటం జరుగుతున్న రోజులవి. పంచాది నిర్మల గురించి చెప్పేవాడు. సుబ్బారావు పాణిగ్రాహి కట్టిన పాటలను గుండెకు హత్తుకునేవాడు. ఈ సాయుధపోరాటం మా భూమి సినిమాగా రిలీజ్ అయింది. బయట నుండి తన వంతుగా ఏదో ఒకటి చేయకుండా వుండలేకపోయినాడు. "ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా..." అని పాటల రికార్డు మోగుతుండగా 'మా భూమి' సినిమా బండి బజారులో వస్తూవుంది. శివరామ్ సారు, బండి ముందు గుంపులో కలిసిపోయి ఆ సినిమా %జుఖఎజూష్ట్రశ్రీవ౦% పంచడం మొదలుపెట్టినాడు. "సమాజం మన మైండును కండీషన్ చేస్తుంది. బీ కేర్‌ఫుల్" అని హెచ్చరించేవాడు. "సీ సర్, సీ.. మీ మైండ్ ఏమి ఆలోచిస్తోందో గమనించండి" అనేవాడు. "నేను, నా మైండు.. అంటూ రెండు నేనులు వున్నాయా?" "చూసేవాడు, చూడబడేది రెండూ ఒకటే సర్" అనేవాడు. జిడ్డు కృష్ణమూర్తి, రమణ మహర్షి, అరబిందోలను అనంతపురం సాంస్కృతిక వాతావరణానికి దగ్గర చేసినవాడు. బయలు తత్వం, అచలయోగం.. అంటూ అధ్యాత్మికానికి జానపదుల గొంతును తొడిగేవాడు. పక్షులు, పువ్వులు, పసిపాపల మధ్య జీవనకళ వెదుక్కునేవాడు. కొబ్బరాకులు వెన్నెలను చెరిగినట్లు.. అన్న కవితాత్మక వాక్యాలతో అతడి వచన రచనలు నిండిపోయేవి.

# నారా లోకేష్.. స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారు : పల్లా శ్రీనివాసరావు



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ఏపీ వ్యాప్తంగా ఈరోజు చేపట్టామని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గత జగన్ ప్రభుత్వంలో రేషన్ కార్డుపై ఆ నాయకుడు బొమ్మలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. స్మార్ట్ నాయకుడు నారా లోకేష్ అని.. వారు ఆలోచనపరంగా స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రశంసించారు. ఇవాళ(సోమవారం) విశాఖపట్నంలోని కొత్త గాజువాక 66వ వార్డ్ కనితి రోడ్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ఏపీ వ్యాప్తంగా ఈ రోజు చేపట్టామని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వంలో రేషన్ కార్డుపై ఆ నాయకుడు బొమ్మలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. రేషన్ కార్డులపై, భూముల పట్టాలపై రాజముద్ర ఉండాలి తప్పా నాయకుల బొమ్మలు ఉండకూడదని ఆకాంక్షించారు. లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదవాడికి ఇచ్చిన రేషన్ సరుకులు వృథా చేయకూడదని కోరారు. రేషన్ సరుకులు పాదదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు.

### నిధులు విడుదల..

మరోవైపు.. క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ. 8 కోట్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు జారీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోటి 46 లక్షల 21 వేల 223 క్యూఆర్ ఆధారిత స్మార్ట్ కార్డుల తయారీ, పంపిణీకి నిధులు జారీ చేసింది. ఒక్కోస్మార్ట్ రేషన్ కార్డు తయారీకి రూ. 4. 66 ఖర్చు అవుతోందని ఆదేశాల్లో ప్రభుత్వం తెలిపింది. తదుపరి చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లాయిస్ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వులను ఎక్స్ అఫిషియో కార్యదర్శి సౌరబ్ గౌర్ జారీ చేశారు.

# ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకు సుప్రీంలో ఊరట..



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఆయనపై హైదరాబాద్‌లో దాఖలైన ఎఫ్ఐఆర్ కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై కానిస్టేబుల్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తున్నట్లు తీర్పువెలువరించింది. రఘురామ, అతడి కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్.. ఈ కేసును తాను కొనసాగించుకోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జెకె మహేశ్వరి ధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది.కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్‌లోని రఘురామకృష్ణరాజు నివాసం వద్ద ఎస్‌కే ఫరూక్ బాషా అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. ఆయన భద్రతా సిబ్బంది పిలిచి విచారించారు. ఐడీ, ఆధార్ కార్డులు చూపించమని అడగ్గా ఫరూక్ అందుకు నిరాకరించాడు. దీంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించి రఘురామ పీఏ ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో ఫరూక్ బాషా ఏపీ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ అని తేలింది. ఆ తర్వాత విధి నిర్వహణలో ఉన్న తనపై నలుగురు వ్యక్తులు దాడి చేశారంటూ.. ఎంపీ రఘురామ కృష్ణరాజుతోపాటు మరో నలుగురిపై ఫరూక్ బాషా కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తనతో పాటు తన కుమారుడు, మరో ఇద్దరిపై నమోదైన కేసును క్వాష్ చేయాలని రఘురామ హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది.ఈ తీర్పును సవాల్ చేస్తూ 12 జూలై 2022న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ సమయంలో ఎంపీగా ఉన్నానని, అప్పటి సీఎం వైఎస్ జగన్‌తో ఘర్షణలు ఉన్న కారణంగా వై కేటగిరీ భద్రత ఉండేదన.. అందుకే అనుమానాస్పదంగా తిరుగాడుతున్న వ్యక్తిని సందేహంతో ప్రశ్నిస్తే ఇదంతా జరిగిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అదీగాక, ఇటీవల ఫరూక్ సైతం ఏపీకి, హైదరాబాద్ కు 400 కిలోమీటర్ల దూరం ఉన్న కారణంగా పిటిషన్ ఉపసంహరించుకోవాలని ముందుకొచ్చిన నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కేసును కొట్టివేసింది.

# కష్టపడే కార్యకర్తలకు పదవుల్లో ప్రాధాన్యం

- కష్టపడే కార్యకర్తలకు పదవుల్లో ప్రాధాన్యం
- సమావేశంలో మాట్లాడుతున్న హోం మంత్రి వంగలపూడి అనిత
- రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్న సీఎం చంద్రబాబు
- అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రాష్ట్ర హోం మంత్రి అనిత




తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తల గౌరవాన్ని పెంచేందుకు అధిష్ఠానం తగిన పదవులు కట్టబెడుతున్నదని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ టీడీపీ పార్లమెంటరీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత నిర్మాణ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారని, ఐదేళ్ల వైసీపీ పాలనలో గాడితప్పిన రాష్ట్రాన్ని ఏడాదిలోనే అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు, బాపట్ల జిల్లా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, దేశంలో కోటి మందికిపైగా సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ టీడీపీ అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతల అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని, టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత కార్యకర్తలదేనన్నారు. జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించేందుకు కార్యకర్తలు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. పార్టీ పదవుల విషయంలో సీనియర్లకు ప్రాధాన్యతం ఇవ్వడంతోపాటు ఇదే సమయంలో యువతకు అవకాశాలు కల్పిస్తూ మహిళలకు పెద్ద పీట వేస్తున్నట్టు చెప్పారు. తొలుత కార్యాలయ ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కేఎస్ఎన్ఎస్ రాజు, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, వంశీ, చింతకాయల రాజేశ్, కోరాడ రాజబాబు, బొండా జగన్, లాలం కాశీనాయుడు, దాడి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిని మెగాసిటీగా మారుస్తాం: మంత్రి నారాయణ



తిరుపతి: తుడా టవర్స్‌ను జూన్ ఆఖరు నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో క్రమపద్ధతి లేకుండా టౌన్ ప్లానింగ్ చేశారని విమర్శించారు. ఓ పట్టణంలో ఇంటింటి సర్వే చేపట్టగా.. లేఔట్స్, భవనాలు ఇష్టమొచ్చినట్లు నిర్మించినట్లు అందులో తేలిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. తిరుపతిని మెగాసిటీగా మార్చేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు."కూటమి ప్రభుత్వంలో నిర్మాణాల అనుమతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా టౌన్‌ప్లానింగ్ నిబంధనలను సరళతరం చేశాం. నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేసుకుంటే అందరికీ మంచిది. టీడీఆర్ బాండ్లు రాష్ట్రంలో ప్రధాన సమస్య. తణుకులో రూ.50 కోట్ల విలువైన బాండ్లను రూ.750 కోట్లకే జారీ చేశారు.. తిరుపతిలో 1077 బాండ్లు వచ్చాయి. వీటిలో 709 మంజూరు చేశారు.. ఇంకా 368 పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో న్యాయపరమైన సమస్యలతో 59 ఉన్నాయి. రాష్ట్రంలో విశాఖ, గుంటూరు, తిరుపతిలో ఎక్కువ టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని వీలైనంత తొందరగా క్లియర్ చేస్తాం" అని మంత్రి నారాయణ తెలిపారు

# కూటమి ప్రభుత్వంపై విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుంది: మంత్రి గొట్టిపాటి



కూటమి ప్రభుత్వంపై విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. వైకాపా తప్పుడు ప్రచారాలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. 'సూపర్ సిక్స్' అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో ఒక్క అవకాశం అంటూ గతంలో జగన్ అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. అనంతరం మాట తప్పి మడమ తిప్పారని విమర్శించారు. జగన్ కారణంగా దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందని దుయ్యబట్టారు. అమరావతిపై అక్కసుతో 5 ఏళ్లు రాజధాని అభివృద్ధి చేయకపోగా విధ్వంసం చేశారని మండిపడ్డారు. అదే ద్వేషంతో ఇప్పుడు అసత్యాలతో విషప్రచారం మొదలుపెట్టారని తెలిపారు.

# ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ



**తిరుపతి, గాయత్రి వార్తలు**
ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ. ఈసందర్భంగా మాట్లాడుతూ హిందువుల్లోఐక్యత పెంచేందుకు బహిరంగంగా వేడుకలు చేసే సంప్రదాయం ప్రారంభం అయింది.ప్రతి శుభకార్యం ముందు వినాయక స్వామిని పూజించడం మన సంప్రదాయం.వినాయక చవితి వేడుకలు ఇళ్లలోనే కాకుండా వాడవాడలో చేసుకోడం ప్రత్యేకత.

అందరిలో ఐకమత్యం, కష్టాన్ని పంచుకునేటువంటి తత్వం, ఖర్చుల నిర్వహణ సామరస్యత నేర్పేది వినాయక చవితి వేడుకలు.తిరుపతిలో 24 సంవత్సరాలుగా మహోత్సవ కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అభినందిస్తున్నాను.రాజకీయాల కతీతంగా సంఘ ప్రేరణతో పనిచేయడం ముదావహం. మహోత్సవ కమిటీ కన్వీనర్ గా సామంచి శ్రీనివాస 24 ఏళ్లుగాఓర్పుతో నేర్పుతో నిర్వహిస్తున్నారని మీ ద్వారా తెలిసి వచ్చింది లభించే లక్షణాలు.తిరుపతి ఆధ్యాత్మిక నగరం లో మహోత్సవ కమిటీ చేసే కార్యక్రమాలు రానున్న కాలంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 25, గాయత్రి వార్తలు:**
వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ గోపి ఆధ్వర్యంలో సోమవారం పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు, పీస్ కమిటీ మీటింగ్ లో అన్ని మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొన్నారు, ఈ



సందర్భంగా సిఐ గోపి మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని మతాల పెద్దలు పోలీసు వారికి సహకరించాలని కోరారు, సోషల్ మీడియాలో మత కలహాలు సృష్టించే విధంగా, విషపూరిత పుకార్లను నమ్మవద్దు అని కోరారు, ప్రశాంతమైన వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని అన్నారు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ప్రజాశాంతికి భంగం కలిగించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు, ప్రజలు అన్నదమ్ముల వలె కలిసి ఉండి ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం టిడిపి యువ నేత మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
రాష్ట్రంలో కూటమి ప్రభుతం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఇచ్చిన మాట తప్పదని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని టీడీపీ యువనాయకుడు, మాజీ కౌన్సిలర నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం 22వ వార్డు పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఆయన స్మార్ట్‌రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని కూటమి ప్రభుత్వంతుచాతప్పకుండా నెరవేరుస్తోందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డీఎస్సీ, రైతులకు పెట్టుబడి సాయం తదితర వాటిని అందజేసిందన్నారు. ఇక స్మార్ట్ రేషన్‌కార్డును గుర్తింపుకార్డుగా కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో కర్ణాటక హైకోర్టు జడ్జ్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 25, గాయత్రి వార్తలు:**
కర్ణాటక హైకోర్టు జడ్జ్ సీఎం జోషి కుటుంబ సమేతంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు, ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు, దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ మోహన్, నాగభూషణం, ఏపీఆర్వో రవి,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది కలిసి చేసే ఆస్థి సంబంధిత నేరాలను గ్యాంగ్ కేసులుగా గుర్తింపు..

**- గత 10 సంవత్సరాలుగా గ్యాంగ్ నేరాలను గుర్తించి, అట్టి వ్యక్తులపై గ్యాంగ్ కేసులు నమోదు చేయండి..**
**- అధికారులకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాలు ..**

**గాయత్రి వార్తలు**
ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఈ గ్యాంగ్ కేసులు నమోదు చేయడానికి ముఖ్య ఉద్ధేశ్యం అలవాటు పడిన నేరస్తులు, ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కలిసి గ్యాంగ్ గా ఏర్పడి, వివిధ రకాల ఆస్థి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారని, వీరి నుండి సమాజాన్ని రక్షించాలని, భవిష్యత్తులో తిరిగి ఇలాంటి నేరాలు చేయకుండా నివారించడమే ఈ గ్యాంగ్ కేసుల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నూతన చట్టాలను అనుసరిస్తూ.., తెలంగాణ రాష్ట్ర డి.జి.పి జితేందర్ ఆదేశాల మేరకు గడిచిన 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు నేరాలలో పాల్గొన్నట్లయితే వారిపై గ్యాంగ్ కేసులను నమోదు




చేయాలని జిల్లా ఎస్పీ గారు అధికారులకు సూచించారు ఈ గ్యాంగ్ కేసులు నాన్ బెయిలబుల్, న్యాయస్థానం ముందు నిందితులకు 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు.

# కాకతీయ టెక్స్టైల్ పార్క్ వరంగల్ బస్టాండ్ నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

**గాయత్రి వార్తలు**
కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ (కెఎంటిపి) నుండి వరంగల్ బస్టాండ్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ బస్సు ఊకల్ హవేలీ, కోనేమాకుల, ధర్మారం, జాన్‌పీర్ మీదుగా వరంగల్ బస్టాండ్‌కి చేరుతుందని తెలిపారు. టెక్స్టైల్ పార్క్‌లో పనిచేసే కార్మికులు, సిబ్బంది, సమీప గ్రామ ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని చెప్పారు. పరిశ్రమల అభివృద్ధికి రవాణా సౌకర్యం కీలకమని, భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. డా. సత్య శారద మాట్లాడుతూ... పరిశ్రమల అభివృద్ధి అంటే కేవలం యూనిట్లు స్థాపన మాత్రమే కాదని, కార్మికుల సంక్షేమం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా కార్మికులు సమయానికి చేరుకునేలా బస్సు నడవాలని సూచించారు. త్వరలో మరిన్ని ప్రాంతాల నుండి కూడా కెఎంటిపికి బస్సు సేవలు కల్పిస్తామని తెలిపారు. రోజూ ఉదయం, సాయంత్రం రెండు వైపులా ఈ బస్సులు నడుస్తాయని అధికారులు చెప్పారు. కొత్త సౌకర్యంపై కార్మికులు ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యే, కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిజిఐడిసి జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామినాయక్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఆర్టీసీ డీఎం ధరమ్‌సింగ్, యంగ్‌వన్, గణేశా కంపెనీ



మేనేజర్లు, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ, కార్మికులు పాల్గొన్నారు.

# భార్య హత్య 24 గంటల్లోనే భర్త అరెస్ట్

**గాయత్రి వార్తలు**
మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో భార్య హత్య కేసులో పోలీసులు 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు. సూర్యాపేట జిల్లా దిర్శనపల్లికి చెందిన బాదావత్ గౌతమిని (23) గత మే నెలలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్య తండాకు చెందిన బానోతు గణేష్ (23)తో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో భారీ కట్నం, బంగారు ఆభరణాలు ఇచ్చినప్పటికీ, గణేష్ అదనపు కట్నం కోసం భార్యను శారీరక, మానసికంగా వేధించేవాడు. ఈ నెల 23న అర్ధరాత్రి నిద్రలో ఉన్న గౌతమిని బెడ్‌షీట్‌తో ఊపిరాడనివ్వకుండా హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం పరారైన నిందితుడు, వరంగల్ రైల్వే స్టేషన్ వైపు వెళ్తుండగా, చౌరస్తా వద్ద పోలీసులు పట్టుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును వేగంగా ఛేదించి నిందితుడిని పట్టుకున్న ఇన్స్పెక్టర్ ఎన్. కరుణాకర్, ఎస్ఐ శివకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్,



కానిస్టేబుళ్లు రామ్‌కుమార్, విజయ్‌లను ఏఎస్పీ వరంగల్ అభినందించారు.

# సత్తుపల్లి పట్టణం లో మరియు వేంసూరు మండలం లో పలు పరామర్శల కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

**గాయత్రి వార్తలు**
సత్తుపల్లి పట్టణం సిద్దారం రోడ్ విజేత హాస్పిటల్ రోడ్ లో మరియు వేంసూర్ మండలం లో కల్లూరు గూడెం గ్రామం మరియు అడవి రామన్న పాలెం గ్రామం లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు డాక్టర్ మట్టా దయానంద్



ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు వేంసూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సత్తుపల్లి మండల వేంసూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా యూత్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంభ సభ్యులు పరామర్శించి మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డి mlc చంద్రశేఖర్ ,కాకాని పూజిత.

**కావలి: గాయత్రి వార్తలు**
త్వరలో చలో అన్నవరం తేదీ ప్రకటిస్తాం.మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డి.కేసులలో ఉన్న వారి కుటుంబ సభ్యులు జోలికి వేస్తే సహించం. మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డిమాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంభం సభ్యులు పోలీసులు వేధిస్తున్నారు. mlc చంద్రశేఖర్ రెడ్డి.అన్నవరంలో జరిగిన డ్రోన్ ఘటన నిజం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కి తెలియదా.. mlc చంద్రశేఖర్ రెడ్డి.మాకంటే మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మంచి వ్యక్తినే విషయం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కి తెలుసు . mlc చంద్రశేఖర్ రెడ్డి.అసత్య కేసులు పెట్టడం ఏమిటి .. mlc చంద్రశేఖర్ రెడ్డి



# జనం మెచ్చిన నాయకుడు శాంతారామ్ జె పవార్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 25, గాయత్రి వార్తలు:**
పట్టణంలోని ది స్కూల్ ఆవరణలో శాంతా రామ్ రావు కాంస్య విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన కుమార్తె డాక్టర్ అర్చన జె. పవార్ ప్రత్యేక




పూజలు నిర్వహించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అందరి అభిమాన రాజకీయ నాయకుడిగా, జనం మెచ్చిన నేతగా, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఎందరికో రాజకీయ పాటవాలు నేర్పి, రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చూపిన వ్యక్తి అని అన్నారు. శాంతా రామ్ రావు పవార్ ఇప్పుడు మన మధ్య లేకపోయినా, వారి జ్ఞాపకాలు మాత్రం పదిలం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీవీఆర్ గ్రూపు డైరెక్టర్లు జనార్ధన్ రావు జె. పవార్, ముకుంద రావు జె.పవార్, దయా రామ్ ఎం. పవార్, శివశంకర్ రావు వి. పవార్, పడోల్కర్ మహేశ్వర్ రావు, సదా రామ్ , సత్య నారాయణ, హెచ్ బాబు, దొర నాయుడు, టైలర్ రాము, నారాయణ, వేంకటేశ్వర రావు, ది స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మధ్యప్రదేశ్‌లో అలియా ప్రేమయుద్ధం?

బాలీవుడ్ అందాల తార అలియా భట్, రణ్‌బీర్ కపూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'లవ్ అండ్ వార్'. ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహిస్తున్నారు. విక్కీ కౌశల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది చిత్రం. ఇందులో భాగంగానే తదుపరి షెడ్యూల్ కోసం బ్రిటిష్ కాలం నాటి ఆర్మీ కంటోన్మెంట్‌కు ప్రసిద్ధి చెందిన మధ్యప్రదేశ్‌లోని మోవ్ పట్టణానికి చిత్రబృందం పయనమైనట్లు తెలుస్తోంది. అక్కడ 15రోజుల పాటు ఈ సినిమాలోని ప్రధాన సన్నివేశాలను తీర్చిదిద్దనున్నట్లు సమాచారం. యుద్ధం, ప్రేమ, త్యాగం లాంటి అంశాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది.

# విదేశాల్లో తొలి షెడ్యూల్

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి కలయికలో 'స్పిరిట్' పేరుతో ఓ బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిసింది.



# ఈ పాత్ర గురించి నా మనవళ్లకు చెప్పను: నాగార్జున



రజనీకాంత్ ప్రధానపాత్రలో రానున్న 'కూలీ'లో అగ్ర నటీనటులు మెరవనున్న విషయం తెలిసిందే. నాగార్జున, శ్రుతి హాసన్, ఆమిర్ ఖాన్ ఇలా భాషతో సంబంధంలేకుండా లోకేశ్ కనగరాజ్ సృష్టించిన ప్రపంచంలో వీరంతా సందడి చేయనున్నారు. ఆగస్టు 14న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ తారలు వారి పాత్రల గురించి మాట్లాడారు.

### దీని గురించి వాళ్లకు చెప్పను: నాగార్జున

అగ్ర కథానాయకుడు నాగార్జున సీరియస్ పాత్రలతోనూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇటీవలే కుబేరతో సక్సెస్ అందుకున్న ఆయన ఇప్పుడు 'కూలీ'లో భిన్నమైన పాత్రతో రానున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కింగ్ 'సైమన్' పాత్రలో కనిపించనున్నారు. తాజాగా తన పాత్ర గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇందులో నెగెటివ్ రోల్‌లో కనిపిస్తానన్నారు. ఈ పాత్ర గురించి తన మనవళ్లకు కచ్చితంగా చెప్పాలనుకోవడం లేదని చమత్కరించారు. ఎందుకంటే ఇది అంత బ్యాడ్‌గా ఉంటుందన్నారు. ఇక రజనీకాంత్‌పై ప్రశంసలు కురిపించారు. "సూపర్‌స్టార్‌తో పని చేయడం అద్భుతమైన అనుభవం. సెట్‌లో ఆయన ఉంటే ఆ సందడే వేరుగా ఉంటుంది. తమిళంలో డైలాగుల విషయంలో సాయం చేశారు. నేను ఎంత నెగెటివ్‌రోల్‌లో కనిపించినప్పటికీ ఆయన దాన్ని సెట్‌లో అంత పాజిటివ్‌గా మార్చేశారు" అని అన్నారు.

### నిజజీవిత పాత్రకు పూర్తి వ్యతిరేకం: శ్రుతి హాసన్


'కూలీ'లో శ్రుతి హాసన్ ప్రీతి అనే పాత్రలో కనిపించనున్నారు. దీని గురించి ఓ ఇంటర్వ్యూలో పెదవి విప్పారు. "ప్రీతి నాలాంటి అమ్మాయి అని నేను చెప్పను. కానీ, ఆమెలోని కొన్ని అంశాలకు నేను కనెక్ట్ అయ్యాను. నేనే కాదు.. ఇది రిలీజ్ అయ్యాక చాలా మంది మహిళలు ఆ పాత్రకు కనెక్ట్ అవుతారు. ఆమె ఎంతో బాధ్యతగల అమ్మాయి. ఎంతోమందికి స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు.

### స్క్రిప్ట్ వినకుండానే ఓకే చేశా: ఆమిర్ ఖాన్

ఇటీవలే సితారే జమీన్ పర్‌తో విజయాన్ని అందుకున్న ఆమిర్ 'కూలీ'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఈ సినిమాకు ఓకే చేసినట్లు తెలిపారు. "లోకేశ్ నన్ను కలవడానికి వస్తున్నాడని నాకు తెలియదు. వచ్చి 'కూలీ' గురించి చెప్పాడు. రజనీకాంత్ సినిమా అని తెలియగానే వెంటనే ఓకే చెప్పా. బహుశా నా కెరీర్‌లో మొదటిసారి స్క్రిప్ట్ వినకుండా ఓకే చెప్పాను. రజనీకాంత్ ఎంతోమందికి స్ఫూర్తి. ఇందులో నటించడానికి ఆయనపై ఉన్న ప్రేమ కూడా ఒక కారణం. ఆయన కళ్లు అంటే నాకు చాలా ఇష్టం" అని అన్నారు.

### మోనిక చేసినప్పుడే ఆ విషయం తెలుసు: పూజా హెగ్డే

యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాలో నటి పూజా హెగ్డే ఓ హుషారైన పాటలో యూత్‌ను అలరించనున్నారు. మోనిక అంటూ సాగే ఆ పాట గురించి ఆమె స్పందించారు. "సూర్య రెట్రోలో 'కనిమా..' పాట విడుదల అయ్యే వరకూ అంత వైరలవుతుందని తెలియదు. కానీ, 'కూలీ'లో పాట చిత్రీకరణలోనే ఇది బ్లాక్‌బస్టర్ అవుతుందని ప్రేక్షకులకు ఇది నచ్చుతుందని అర్థమైంది" అని చెప్పారు.



# రిలీజ్‌కు ముందే 'కూలీ' రికార్డు

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'కూలీ' . ఈ సినిమాను ప్రకటించిన నాటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది.

విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.



# 'తుడరుమ్' దర్శకుడితో కార్తి?

కథానాయకుడు కార్తి ఇప్పటికే 'వా వాతియారే', 'సర్దార్ 2' చిత్రాల్ని పూర్తి చేశారు. ఇటీవలే 'మార్షల్' సినిమాని పట్టాలెక్కించారు. మరోవైపు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'ఖైదీ 2'ను చేయనున్నారు. అయితే ఈలోగానే ఇప్పుడాయన వద్దకు మరో కథ వచ్చినట్లు తెలుస్తోంది. మలయాళ దర్శకుడు తరుణ్ మూర్తి దీన్ని వినిపించినట్లు సమాచారం. ఆయన ఇటీవలే మోహన్‌లాల్‌తో 'తుడరుమ్' అనే సినిమా చేశారు. దీనికి తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి ఆదరణే దక్కింది. ఇప్పుడాయన తదుపరి చిత్రం కోసం కార్తితో చర్చలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే లార్క్ స్టూడియోస్ సంస్థలో ఇది పట్టాలెక్కే అవకాశముంది.

# ప్రతి ప్రేమికుడు ఒక విలనే

యాక్షన్ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న సినిమాలలో 'బాఘీ' ఫ్రాంచైజీ ఒకటి. అందులో భాగంగా రానున్న నాల్గవ చిత్రమే 'బాఘీ 4'. ఇందులో కథానాయకుడిగా టైగర్ ష్రాఫ్, సంజయ్ దత్ ప్రతినాయక పాత్రలో నటిస్తున్నారు. సోనమ్ బజ్వా, హర్నాజ్ సంధు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి ఎ.హర్ష దర్శకత్వం వహించారు. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మించారు. తాజాగా చిత్రబృందం సామాజిక మాధ్యమాల వేదికగా టీజర్‌ను విడుదల చేసింది. "నేను చిన్నప్పుడు మా అమ్మ చెప్పే కథలు వినేవాడిని. ఒక హీరో ఒక విలన్. అప్పట్లో నాకు తెలియదు నా కథకు హీరో, విలన్ రెండూ నేనే అవుతానని. ప్రతి ప్రేమికుడు ఒక విలన్" లాంటి సంభాషణలతో సాగే ఈ ట్రైలర్ ఆద్యంతం మాస్ యాక్షన్ సన్నివేశాలతో థ్రిల్‌ని పంచుతోంది. ఈ సినిమా సెప్టెంబరు 5న థియేటర్లలో విడుదల కానుంది.



# వార్ 2లో 'యానిమల్' విలన్.. వైరలవుతోన్న వార్త

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్2' 2). కియారా అద్వాణీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ సినిమాలో కనిపించనున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా క్లైమాక్స్‌లో బాబీ అతిథి పాత్రలో మెరుస్తారని సమాచారం. ఇటీవల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని వాటిని ఎవరూ రివీల్ చేయొద్దని కోరారు. దీంతో ఆ సర్‌ప్రైజ్ ఈ పాత్రే కావొచ్చని అభిమానులు భావిస్తున్నారు.'యానిమల్'తో మంచి విజయాన్ని అందుకుని అందరి ప్రశంసలు సొంతం చేసుకున్నారు బాబీ దేవోల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విజయంలో స్క్రిప్ట్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. సూర్య హీరోగా వచ్చిన 'కంగువా'లో ఆయన ప్రతి నాయకుడిగా కనిపించారు. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోకపోవడంపై ఆయన స్పందించారు. స్క్రిప్ట్ సరిగా లేకపోతే ఏ సినిమా కూడా ఆడదని



అన్నారు.

"సూర్య చాలా గొప్ప నటుడు. 'కంగువా' మంచి విజయం సాధిస్తుందని అందరం అనుకున్నాం. కానీ మేం ఆశించింది జరగలేదు. స్క్రిప్ట్ వర్కౌట్ కానప్పుడు ఎవరూ ఏం చేయలేరు. కొన్నిసార్లు నేను ఏం ఆలోచించకుండా సినిమా షూటింగ్‌ను ఎంజాయ్ చేస్తాను. అలా ఎంజాయ్ చేసిన వాటిల్లో 'కంగువా' ఒకటి. నేను నటుడిగా ఎదగడానికి సినిమాలు చేస్తున్నాను. అందుకే భిన్నమైన పాత్రలు ఎంచుకుంటాను. 'డాకు మహారాజ్'లో బాలకృష్ణతో నటించిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నిజంగానే మాస్ హీరో" అని తెలిపారు.